గిరిజనుల ఆరాధ్య దైవం సేవాలాల్

• ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

బడంగ్‌పేట, ఫిబ్రవరి15: సేవాలాల్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. గురువారం మహేశ్వరం మండలంలోని ఉప్పుగడ్డ తండాలో శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ జయంతిని నిర్వహించారు. సేవాలాల్ చిత్ర పటానికి ఎమ్మెల్యే పూల మాల వేసి నివాళులర్పించారు. సేవాలాల్ ఆలయంలో పూజలు చేశారు. సమాజ మార్పు కోసం ఆయన ఎంతో కృషి చేశారన్నారు. అలాంటి మహాను భావులను ఎప్పుడు గుర్తు పెట్టుకోవాలన్నారు. భవిష్యత్ తరాల వారికి వారి చరిత్రలను తెలియజేయవలసిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మహేశ్వరం మండల అధ్యక్షుడు రాజు నాయక్, బంజారా సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు. గుర్రంగూడలో నిర్వహించిన సేవాలాల్ జయంతి వేడుకలలో మేయర్ పారిజాత నర్సింహారెడ్డి పాల్గొన్నారు.

సేవాలాల్ జయంతిలో పాల్గొన్న బీఆర్ఎస్ ఎల్బీనగర్ ఇన్‌చార్జి ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్

కందుకూరు. ఫిబ్రవరి 15 : గిరిజనుల ఆరాధ్య దైవం సేవాలాల్ అని తహసీల్దార్ గోపాల్, ఎంపీడీవో బానోతు సరిత అన్నారు. సేవాలాల్ సేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఉపాధ్యక్షుడు భీంలాల్ పవార్, శ్రీను నాయక్ ఆధ్వర్యంలో హైదరాబాద్, శ్రీశైలం రహదారిలో శోభాయాత్రను నిర్వహించారు. కార్యక్రమంలో గిరిజ నాయకులు రాష్ట్ర సేవాలాల్ వర్కింగ్ ప్రెసిడెంట్ రఘునాథ్ రాథోడ్, భీంలాల్ పవార్, రాజు నాయక్,సభావత్ క్రిష్ణ నాయక్, మాణిక్యం నాయక్, గోవర్ధన్ నాయక్, జయంధర్, శంకర్ నాయక్, జైపాల్ నాయక్, దేవేందర్‌నాయక్, శ్రీకాంత్ నాయక్, బిక్కు నాయక్, రవీందర్ నాయక్, గోవింద్ నాయక్, రవీందర్ నాయక్, దేశ్యానాయక్, ప్రేమ్ నాయక్, క్రిష్ణనాయక్, సంతోష్, మోహన్ పాల్గొన్నారు.

నీలం రాజశేఖర్ రెడ్డి నగర్ బస్తీలో ..

సైదాబాద్, ఫిబ్రవరి 15 : ఇందిరాసేవా సదన్ డివిజన్ పరిధిలోని నీలం రాజశేఖర్ రెడ్డి నగర్ బస్తీలో సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకలకు డివిజన్ కార్పొరేటర్ జంగం శ్వేత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సేవాలాల్ మహరాజ్ సూచించిన మార్గంలో బంజారా జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో భాగ్యనగర్ జిల్లా ఉపాధ్యక్షుడు జంగం మధుకర్ రెడ్డి, రఘుపతినాయక్, సోమ్లా నాయక్, దేవిలాల్ నాయక్, మాల్యా భీమ్లానాయక్, సోనునాయక్, సక్రిబాయి, తుల్చిబాయి, కమిలి, బుజ్జిబాయి, జకోలి బాయి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

హస్తినాపురం ఆదర్శ్ నగర్ కాలనీలో..

వనస్థలిపురం, ఫిబ్రవరి 15 : సేవాలాల్ జయంతి ఉత్సవాలను హస్తినాపురం ఆదర్శ్ నగర్ కాలనీలో నిర్వహించారు. కార్యక్రమానికి హస్తినాపురం కార్పొరేటర్ సుజాత నాయక్ హాజరై మాట్లాడారు. బంజారాల ఆరాధ్య దైవమైన సేవాలాల్ సంస్కృతిని, జీవన విధానాన్ని వ్యాప్తిపజేశారన్నారు. బంజారాలను విద్యా, నైపుణ్యాల వైపు ప్రోత్సహించి, ఆత్మగౌరవంతో జీవించేలా చైతన్యం చేశారన్నారు. అందరూ ఏకతాటిపై ఉండి హక్కులను సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పలు ప్రత్యేకమైన పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బంజారా నాయకులు చందు, భీమ్‌లాల్, రఘు తదితరులు పాల్గొన్నారు.

బంజారాకాలనీలో ..

హయత్‌నగర్, ఫిబ్రవరి 15 : హయత్‌నగర్ డివిజన్ పరిధిలోని బంజారాకాలనీలో రాంబంటు యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం శ్రీసంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు బీఆర్ఎస్ పార్టీ ఎల్బీనగర్ నియోజకవర్గం ఇన్‌చార్జి ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై శ్రీసంత్ సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు రేవంత్ నాయక్, బాలునాయక్, మెగావత్ గోవర్ధన్ నాయక్, రాము నాయక్, రాజు నాయక్, సీతారాం నాయక్, అంజమ్మ, కాశీరామ్, బంటి, శ్రీనివాస్ నాయక్, బలరాం నాయక్, కాంశ్య నాయక్, కీన్యా, జెగ్‌రామ్, నరేశ్, కిరణ్ సాయి, విజయ్, యువరాజ్ పాల్గొన్నారు.

ఉప్పుగడ్డ తండాలో సంత్ సేవాలాల్ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

కందుకూరులో సేవాలాల్ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న గిరిజనులు

సేవాలాల్ మహరాజ్ జయంతిలో పాల్గొన్న కార్పొరేటర్ జంగం శ్వేత

సేవాలాల్ జయంతిలో పాల్గొన్న కార్పొరేటర్ సుజాత, తదితరులు

సేవాలాల్ చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

సంత్ సేవాలాల్‌కు ఘన నివాళి

మన్సూరాబాద్, ఫిబ్రవరి 15: సమాజ శ్రేయస్సు కోసం సంత్ సేవాలాల్ మహరాజ్ చూపిన మార్గం ఎంతో ఆదర్శనీయమైందని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి తెలిపారు. ఎల్బీనగర్ చౌరస్తాలో బంజారా నాయకులు గురువారం ఏర్పాటు చేసిన శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి ఉత్సవాలకు ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బంజారాల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జీవిత చరిత్రను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని సూచించారు. డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు చిరంజీవి, నాయకులు రమావత్ రవినాయక్, లింగంగౌడ్, రమావత్ రాములునాయక్, అంగోత్ శ్రీనివాస్, కేతావత్ గోపాల్‌నాయక్ పాల్గొన్నారు.

ఆడబిడ్డ పెండ్లికి ఉప్పల ఫౌండేషన్ చేయూత

ఆర్థిక సహాయం అందజేస్తున్న ఉప్పల ఫౌండేషన్ కో చైర్‌పర్సన్ ఉప్పల స్వప్న

మన్సూరాబాద్, ఫిబ్రవరి 15: పేదింటి ఆడబిడ్డ పెండ్లికి ఉప్పల ఫౌండేషన్ చేయూత నిచ్చింది. మొయినాబాద్, మేడిపల్లి గ్రామానికి చెందిన తలారి ఎట్టయ్య, యాదమ్మ దంపతుల కుమార్తె పల్లవి వివాహం ఇటీవల నిశ్చయమైంది. ఎట్టయ్య, యాదమ్మ దంపతుల ఆర్థిక పరిస్థితిపై కొందరు వ్యక్తులు తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్త దృష్టికి తీసుకెళ్లారు. ఆయన వెంటనే స్పందించి ఉప్పల ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో పల్లవి వివాహానికి ఆర్థిక సహాయం అందించేందుకు ముందుకు వచ్చారు. ఉప్పల శ్రీనివాస్‌గుప్త సూచనల మేరకు గురువారం నాగోల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉప్పల ఫౌండేషన్ కో చైర్‌పర్సన్ ఉప్పల స్వప్న పెండ్లి కూతురు పల్లవికి పుస్తె, మట్టెలు, చీర, గాజులను అందజేశారు.

ఎల్బీనగర్ ఏసీపీగా క్రిష్ణయ్య

మన్సూరాబాద్, ఫిబ్రవరి 15: ఎల్బీనగర్ డివిజన్ ఏసీపీగా క్రిష్ణయ్య గురువారం బాధ్యతలు స్వీకరించారు. టీఎస్ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డీఎస్‌పీగా పని చేస్తున్న క్రిష్ణయ్య ఎల్బీనగర్ ఏసీపీగా బదిలీపై వచ్చారు. ఎల్బీనగర్ ఏసీపీగా కొనసాగుతున్న జానకిరెడ్డిని డీజీపీ కార్యాలయంలో రిపోర్టు చేయాల్సిందిగా ఆదేశాలు అందాయి. ఏసీపీ క్రిష్ణయ్య మాట్లాడుతూ శాంతిభద్రతలను కాపాడేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఆర్యవైశ్యుల అభ్యున్నతికి కృషి చేయాలి

కార్యవర్గ సభ్యులతో రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్త

మన్సూరాబాద్,ఫిబ్రవరి 15: ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ వికారాబాద్ జిల్లా నూతన కార్యవర్గాన్ని గురువారం నాగోల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్త ప్రకటించారు. ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ వికారాబాద్ జిల్లా ప్రధానకార్యదర్శిగా కల్వ శేషాద్రి, పీఆర్వోగా గురురాజ్, సాంస్కృతిక కార్యదర్శిగా గౌరీశంకర్, మీడియా ఇన్‌చార్జిగా ప్రవీణ్‌కుమార్, ఉపాధ్యక్షులుగా రాజ్‌కుమార్, శ్రీకాంత్, సంయుక్త కార్యదర్శిగా హరీశ్‌కుమార్, సేవాదల్ కమిటీ సెక్రటరీగా సతీశ్‌కుమార్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఉప్పల శ్రీనివాస్‌గుప్త మాట్లాడుతూ ఆర్యవైశ్యుల అభ్యున్నతి కోసం ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ పాటు పడాలని సూచించారు.

చిన్నారులకు అక్షరాభ్యాసం

అంగన్‌వాడీ కేంద్రంలో అక్షరాభ్యాసం చేయిస్తున్న పంచాయతీ కార్యదర్శి శివశంకర్

కందుకూరు, ఫిబ్రవరి 15 : మండల పరిధిలోని కొత్తగూడ అంగన్‌వాడీ కేంద్రంలో చదువుకుంటున్న చిన్నారులకు పంచాయతీ కార్యదర్శి శివశంకర్‌తో పాటు టీచరు తల్లోజు సరస్వతి ఆధ్వర్యంలో చిన్న పిల్లలకు పలకబలపం పట్టించి అక్షరాలు నేర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించాలని కోరారు. చిన్నప్పటి నుంచి విద్యార్థులను సన్మార్గంలో నడిపించాలన్నారు. చిన్న పిల్లలకు అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రభుత్వం పౌష్టికాహారం అందిస్తుందని చెప్పారు. ప్రభుత్వం అంగన్‌వాడీల బలోపేతం కోసం కృషి చేస్తుందని తెలిపారు. ఆసుపత్రి ఏఎన్ఎం అర్చన, ఆశవర్కర్ చీమల అనిత, రేషన్ డీలర్ బొక్క వీణ బాల్‌రెడ్డి, మాధవాచారి పాల్గొన్నారు.

నిజాయితీ చాటుకున్న 108 సిబ్బంది

హయత్‌నగర్, ఫిబ్రవరి 15 : హయత్‌నగర్ ఆర్టీసీ బస్టాండ్ ఎదుట బైక్, ఆటోకు జరిగిన రోడ్డు ప్రమాదంలో బైక్‌పై ఉన్న వెంకటేశ్ తలకు తీవ్ర గాయాలై ప్రాణపాయ స్థితిలో ఉన్నాడు. సమాచారం అందుకున్న 108 ఈఎంటీ సత్యం, పైలట్ రవికుమార్, సిబ్బంది క్షతగాత్రుడికి ప్రథమ చికిత్స అందించి సకాలంలో ఆస్పత్రికి తరలించారు. ప్రమాదానికి గురైన వెంకటేశ్ వద్దనున్న రూ.76 వేలు తండ్రి శ్రీనుకు హయత్‌నగర్ పోలీసుల సమక్షంలో అందించి తమ నిజాయితీని చాటుకున్నారు.

క్షతగాత్రుడి తండ్రికి నగదు అందజేస్తున్న 108 ఈఎంటీ సత్యం

హయత్‌నగర్ సర్కిల్ ఉప కమిషనర్‌గా తిప్పర్తి యాదయ్య

ఎల్బీనగర్ మూడు సర్కిళ్ల ఉప కమిషనర్లు బదిలీ

ఎల్బీనగర్, ఫిబ్రవరి 15 : జీహెచ్ఎంసీ ఎల్బీనగర్ జోన్‌లోని ఎల్బీనగర్ మూడు సర్కిళ్ల ఉప కమిషనర్లు బదిలీ అయ్యారు. హయత్‌నగర్, ఎల్బీనగర్, సరూర్‌నగర్ సర్కిళ్ల ఉప కమిషనర్లు బదిలీపై వెళ్లగా నూతన ఉప కమిషనర్లు బాధ్యతలను స్వీకరించారు. జీహెచ్ఎంసీ వ్యాప్తంగా ఉప కమిషనర్లు బదిలీ కాగా వారిలో ఎల్బీనగర్ జోన్‌లోని హయత్‌నగర్ సర్కిల్‌కు తిప్పర్తి యాదయ్య ఉప కమిషనర్‌గా వచ్చారు. ముషీరాబాద్ సర్కిల్‌లో విధులు నిర్వహించి బదిలీపై తిప్పర్తి యాదయ్య హయత్‌నగర్ సర్కిల్‌కు వచ్చారు. హయత్‌నగర్ సర్కిల్ ఉప కమిషనర్‌గా ఉన్న రవీందర్‌కుమార్ బదిలీపై జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయానికి వెళ్లారు. అదే విధంగా ఎల్బీనగర్ సర్కిల్ ఉప కమిషనర్‌గా ఉన్న దశరథ బదిలీపై జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయానికి వెళ్లగా ఆయన స్థానంలో నూతన ఉప కమిషనర్‌గా జకియా సుల్తానా బాధ్యతలు స్వీకరించారు. అదే విధంగా సరూర్‌నగర్ సర్కిల్ ఉప కమిషనర్ అరుణకుమారి ప్రధాన కార్యలయానికి బదిలీ కాగా ఆమె స్థానంలో సంగారెడ్డి మున్సిపల్ కమిషనర్‌గా ఉన్న సుజాత సరూర్‌నగర్ ఉప కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించారు.

చేతి పంపులకు మరమ్మతులు చేయిస్తా

హయత్‌నగర్, ఫిబ్రవరి 15 : రానున్న వేసవి కాలం దృష్ట్యా బస్తీల్లోని చేతి పంపులకు మరమ్మతులు చేయిస్తానని హయత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి అన్నారు. గురువారం డివిజన్‌లోని హయత్‌నగర్ ఓల్డ్ విలేజ్, బస్తీలో కార్పొరేటర్ నవజీవన్‌రెడ్డి, బస్తీవాసులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలంలో తాగునీటి ఎద్దడి లేకుండా కాలనీవాసుల సౌకర్యార్థం చేతిపంపుల మరమ్మతులు చేయిస్తానని హామీ ఇచ్చారు. దీనిపై సంబంధిత అధికారులకు ఫోన్‌లో సమస్యను వివరించారు.

డ్రైనేజీ, సీసీ రోడ్డు నిర్మాణానికి కృషి చేస్తా

చంపాపేట, ఫిబ్రవరి15: కాలనీలో పూర్తిగా ధ్వంసమైన డ్రైనేజీ పైప్‌లైన్, సీసీ రోడ్డు నిర్మాణానికి కృషి చేస్తానని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. చంపాపేట డివిజన్ కర్మన్‌ఘాట్ పరిధిలోని శివాలయం కాలనీ వీధిలో గతంలో ఏర్పాటు చేసిన డ్రైనేజీ పైప్‌లైన్ పూర్తిగా ధ్వంసమై కొన్ని రోజులుగా ఆ మురుగు నీరంతా కాలనీ వీధుల వెంట పారుతుంది. దీంతో దుర్వాసన వస్తుంది. అంతే కాకుండా ఈ కారణంగా అక్కడి శివాలయం ముందు సీసీ రోడ్డు పూర్తిగా ధ్వంసమై గుంతల మయంగా మారింది. కాలనీ వాసులు ఇండ్లలోంచి బయటకు వెళ్లడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. గురువారం స్థానిక కాలనీ వాసులు బీఆర్ఎస్ చంపాపేట డివిజన్ అధ్యక్షుడు ముడుపు రాజ్‌కుమార్‌రెడ్డితో వెళ్లి ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిని కలిసి కాలనీలో నెలకొన్న సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. ఎమ్మెల్యే వెంటనే స్పందించి శివాలయం కాలనీలో నూతనంగా డ్రైనేజీ పైప్‌లైన్, సీసీ రోడు నిర్మాణానికి కృషి చేస్తానని తెలిపినట్లు బీఆర్ఎస్ చంపాపేట డివిజన్ అధ్యక్షుడు రాజ్‌కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిని కలసి కోరుతున్న బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు రాజ్‌కుమార్‌రెడ్డి,తదితరులు

కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలి

బడంగ్‌పేట: మీర్‌పేట, బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో చెరువులను కబ్జా చేసిన వారిపై పీడీ యాక్ట్ పెట్టాలని మహేశ్వరం నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కిచ్చనగారి లక్ష్మారెడ్డి ఒక ప్రకటనలో కోరారు. కబ్జా చేసిన చెరువులను మళ్లీ రిస్టోరు చేసేలా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. మహేశ్వరం నియోజక వర్గంలో ఉన్న అన్ని చెరువులను ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పరిశీలిస్తారన్నారు. గతం లో చెరువు విస్తీర్ణం ఎంత ఉందో ఇప్పుడెంతుందో లెక్కలు తీస్తామన్నారు. కబ్జాదారులు ఎవరు, అందులో అధికారుల పాత్ర పైన ఉన్నతాధికారుల దృష్టికి తీసు కు పోతున్నామన్నారు. చెరువుల పరిరక్షణ సమితి, పర్యావరణ పరిరక్షణ సమి తి, స్వచ్ఛంద సంస్థలు సహకరించాలన్నారు.

కమిషనర్ సుమన్‌రావుకు సత్కారం

కమిషనర్ సుమన్ రావును సత్కరిస్తున్న మేయర్ చిగిరింత పారిజాత

సుమన్ రావును సత్కరిస్తున్న డిప్యూటీ మేయర్ ఇబ్రాం శేఖర్

బడంగ్‌పేట, ఫిబ్రవరి15: ఇంతకాలం బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్‌లో కమిషనర్ గా పనిచేసిన సుమన్ రావు బదిలీ కావడంతో మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, డిప్యూటీ మేయర్ ఇబ్రాం శేఖర్, కార్పొరేటర్ సూర్ణ గంటి అర్జున్, అధికారులు నాగేశ్, చంద్రశేఖర్ రెడ్డి, వినిల్, లాలప్ప, యాదగిరి తదితరులు సత్కరించారు.

లోక్ అదాలత్‌ని సద్వినియోగం చేసుకోవాలి

ఆర్కేపురం, ఫిబ్రవరి 15 : జిల్లా న్యాయ సేవాధికార సంస్థ రంగారెడ్డి జిల్లా మార్చి 9వ తేదీన నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌ని సద్వినియోగం చేసుకోవాలని రంగారెడ్డి జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి శశిధర్‌రెడ్డి తెలిపారు. గురువారం కోర్టు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జాతీయ న్యాయ సేవాధికార సంస్థ న్యూ ఢిల్లీ, తెలంగాణ న్యాయ సేవాధికార సంస్థ హైదరాబాద్ ఆదేశాల మేరకు మార్చి 9న రంగారెడ్డి జిల్లాలోని అన్ని కోర్టులలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లా కోర్టులందు పెండింగ్‌లో ఉన్న కేసులు కానీ, ఇదివరకు కోర్టు ముందుకు రాని కేసులు పరిష్కరించుకునే, రాజీ చేసుకునే వేదిక ఈ లోక్ అదాలత్ అని తెలిపారు. లోక్ అదాలత్‌లో కేసులు దాఖలు చేసినప్పుడు కోర్టు రుసుం చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. న్యాయస్థానంలో పెండింగ్‌లో ఉన్న సివిల్ కేసు లోక్ అదాలత్‌కు పంపబడి ఆ తర్వాత పరిష్కరించనట్లయితే వాస్తవానికి కోర్టులో చెల్లించిన కోర్టు రుసుం కూడా పార్టీలకు తిరిగి చెల్లిస్తుందని తెలిపారు. లోక్ అదాలత్ ద్వారా ఇరు వర్గాలు తక్షణ పరిష్కారం పొందవచ్చని చెప్పారు. లోక్ అదాలత్‌లో రాజీకి పడదగ్గ క్రిమినల్ కేసులు, సివిల్ కేసులు, కుటుంబ తగాదా కేసులు, డబ్బు రికవరీకి సంబంధించిన కేసులు మోటార్ వెహికల్ యాక్సిడెంట్ కేసులు, చిట్ ఫండ్ కేసులు, ఎలక్ట్రిసిటీ కేసులు, చెక్కు బౌన్స్ కేసులతో పాటు ఇతర రాజీకి వీలున్న కేసులు సులభంగా పరిష్కరించుకోవచ్చని తెలిపారు.

మీర్‌పేట వార్షిక అంచనా బడ్జెట్ రూ.56 కోట్లు

మాట్లాడుతున్న మేయర్ దుర్గా దీప్‌లాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి

బడంగ్‌పేట, ఫిబ్రవరి15: మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ వార్షిక బడ్జెట్ సమావేశం మేయర్ దుర్గా దీప్‌లాల్ చౌహాన్ ఆధ్వర్యంలో జరిగింది. 2024- 2025 సంవత్సరానికి సంబంధించిన రూ.56.67 కోట్లు వార్షిక అంచనా బడ్జెట్‌ను ప్రవేశపెట్టగా సభ్యులు ఆమోదించారు. వివిధ అంశాలపై సభ్యులు చర్చించారు. అభివృద్ధి పనులకు సంబంధించిన కేటాయింపులపై సమావేశంలో చర్చించారు. పాలన పరమైన అంశాలగురించి సమావేశంలో సభ్యులు ప్రస్తావించారు. పెండింగ్‌లో ఉన్న సమస్యల పై దృష్టి సారిస్తామని మేయర్ పేర్కొన్నారు. కాలనీలలో ఉన్న ప్రధాన సమస్యలను పరిగణనలోకి తీసుకొని పని చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి, కమిషనర్ చంద్రశేఖర్, కార్పొరేటర్లు, అధికారులు పాల్గొన్నారు.

చిన్నారులకు మిటమిన్ ఏ ద్రావణం తాగించాలి

చిన్నారులకు విటమిన్ ఏ ద్రావణం తాగిస్తున్న వైద్యాధికారులు

కందుకూరు. ఫిబ్రవరి 15 : 9 నెలల నుంచి 5 సంవత్సరాలలోపు చిన్నారులకు మిటమిన్ ఏ ద్రావణం తాగించాలని మండల కేంద్రంలోని ప్రభుత్వ దవాఖాన పీహెచ్ఎన్ భారతి తెలిపారు. గురువారం మండల పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు ద్రావణం తాగించారు. భారతి మాట్లాడుతూ చిన్నారులకు మిటమిన్ ఏ ద్రావణంతో రోగ నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. ప్రభుత్వం ఈ నెల 13 నుంచి 18 వరకు మిటమిన్ ఏ ద్రావణం పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తుందన్నారు. ఏఎన్ఎం అర్చన పాల్గొన్నారు